ఈనాటి రచయిత్రులలో అగ్రశ్రేణి నవలా రచయిత్రి
పాఠకులకు అత్యంత ప్రియతమ నవలారచయిత్రి

# మాదిరెడ్డి సులోచన

మహత్తర నవలలు


| | | |
|---|---|---|
| సృష్టిలో తీయనిది | — | 12.50 |
| అమృతకలశం | — | 10-00 |

| | | | |
|---|---|---|---|
| అపరంజి | 10-00 | మిస్టర్ సంపత్ M. A. | 10-00 |
| మామూలు మనిషి | 10-00 | వారసులు | 10-00 |
| సంకాంపురం | 10-00 | అధికారులు ఆశ్రితజనులు | 10-00 |
| శిక్ష | 10-00 | దేవుడిచ్చిన వరాలు | 10.00 |
| రాలిన రేకులు | 10.00 | న్యాయం నిదురపోయింది | 10-00 |
| మోహన రూప | 10.00 | పూల మనసులు | 10-00 |
| లాహిరి | 10.00 | జీవనయాత్ర | 10-00 |
| వీడని నీడ | 7-50 | నాగమల్లికలు | 7-50 |
| అభినేత్రి | 7-50 | అంతం చూసిన అసూయ | 7-50 |
| నిరీక్షణ | 7-50 | అగ్నిపరీక్ష | 7-50 |
| నాతోపాటు నల్గురం | 7-50 | ఆశయాల ఆఖరిమెట్టు | 7-50 |
| గడ్డితినే మనుషులు | 7-50 | ఛిన్నధృవాలు | 7-50 |
| భార్యకోపపతి | 6-00 | సంసార నౌక | 7-50 |
| గాజు బొమ్మలు | 7-50 | మనిషి-మతము | 7-50 |
| అమ్మకానికో అబ్బాయి—కొనడానికో కోమలి | 6-00 | జననీ జన్మభూమి | 7-50 |
| మరో ప్రేమకథ | 8.00 | సంధ్య | 7-50 |
| సంధ్యారాగం | 7-50 | పంతులమ్మ | 7-50 |
| ఇది నా దేశం | 7-50 | అక్కయ్య చెప్పిన కథలు | 7-50 |
| పుణ్యపురుషులు | 7-50 | అద్దాల మేడ | 7-50 |
| నెరజాణలు-మగధీరులు | 7-50 | శ్రీనిలయం | 7-50 |

ప్రతి ఒక్కరూ చదవవలసిన, ప్రతి గ్రంథాలయంలోనూ
ఉంచదగిన
నవలలు ఇవే! ఇవే!! ఇవే!!!


'రిబ్బన్' సుతారంగా కట్ చేసి 'బాల్వాడీకి' ప్రారంభోత్సవం చేశారు ఎమ్. ఎల్. ఏ.

## ఐస్ క్రీమ్



అందరి చప్పట్ల మధ్య హుందాగా లోపలికి అడుగుపెడుతుంటే అందరం అనుసరించాము. మా ఆవిడ మహిళా మండలి ప్రెసిడెంట్ లెండి. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది ఆవిడ వేదిక మీద పెద్దవారి మధ్య కూర్చుంది. నిజం చెప్పొద్దూ. నాకు పల్లమాలిన ముచ్చట వేసింది. నేను ప్రేక్షకులలో ముందు వరసలో కూర్చున్నాను. అందరి ఉపన్యాసాలు పూర్తయిన తర్వాత కమల (నా శ్రీమతి) మైక్ ముందు నిలబడింది. అంతర్జాతీయ బాలల సంవత్సర సందర్భంగా మన వూళ్లో బాల్వాడీ ప్రారంభించడం ముదావహం అంటూ వుపన్యాసం ప్రారంభించి—మన దేశంలో పిల్లలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా వుండేందుకు తగిన పరిస్థితులు లేవని, అవన్నీ ప్రభుత్వం కల్పించాలని, పిల్లలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం తల్లిదండ్రులబాధ్యతలని చెప్పింది చివరగా దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే పిల్లలోయ్ అని చెప్పవచ్చు. అందుకే మనం వాళ్ళను ప్రేమించాలి. ప్రతి ఒక్కరి పిల్లలను మనం సమాన దృష్టితో చూడాలి. అప్పుడే పిల్లల పరిస్థితి బాగుపడుతుంది." అని చెప్పి ముగిం

ఐస్‌క్రీమ్ వైపు చూస్తూ "ఇది పారేయ్యాలా" అన్నాడు నిరుత్సాహంగా. "పారెయ్యడ మెందుకు. ఇలా ఇయ్యి" అంటూ తీసుకుని "వెంకటేశూ" అని పిల్చింది. మా పనిమనిషి కొడుకు రవి ఏడుస్తూనే పరిగెత్తుకుంటూ వచ్చాడు. "ఇంద ఐస్‌క్రీమ్ తీసుకో" అంటూ వాడి చేతికిచ్చింది. వాడు సంతోషంగా అందుకుని తింటూ వెళ్ళాడు.

"వాడి కెందుకమ్మా" అంది మా పనిమనిషి చెత్త వీధిలోకి తీసుకుని వెళ్తూ. "పోనీ లేవే. పిచ్చి వెధవ. వాడికీ తినాలని వుండదా. బంగారమా భాగ్యమా. ముష్టి పదిపైసలు" అంది కమల. "అందరూ మీ

## దీపావళి సిసింద్రీలు
## మేనీ మినీ కథలు

మాదిరిగా మంచోళ్ళుగా వుండరమ్మా" అంది సంతోషపడిన పనిమనిషి. కమల తృప్తిపడిపట్లుంది తన ఉదార స్వభావానికి. నావైపు చూసి నవ్వింది చిన్నగా. నాకు ముచ్చటేసింది. పనివాళ్ళను కూడా ఈక్వల్‌గా ఎవరు ట్రీట్ చేస్తారు?

"అమ్మా! మరి వన్ను తినొద్దన్నావుగదా. మరి వెంకటేశు తింటే జబ్బులు రావా?" అమాయకంగా అడిగిన రవి ప్రశ్న సూటిగా, సురుగ్గా తగిలింది నా మనసులో. నిజమే. ఎంత సత్యం ఉంది వాడి సందేహంలో. నాకే రాలేదు ఆ అనుమానం. ఏం సమాధానం చెబుతుందో అని కమల వైపు చూశాను. ఏం చెప్పాలో తోచలేదల్లే వుంది. "వాళ్ళకు జబ్బులు చెయ్యవురా. వాళ్ళకి బాగా బలం వుంటుంది కదా.

## సీరియల్స్‌నుంచి ఎన్నికచేసిన నవ నవలా తరంగిణి!

| | | | |
|---|---|---|---|
| ప్రేమ నక్షత్రం | — | కొమ్మూరి వేణుగోపాలరావు | 15-00 |
| కలల వెలుగు | — | మాలతీచందూర్ | 12-50 |
| డాక్టర్ ఐ లవ్‌యూ | — | కె. రామలక్ష్మి | 12-50 |
| సినీ జనారణ్యం | — | యస్. ఆర్. నంది | 15-00 |
| సైన్స్-సెన్స్ | — | డా॥ సమరం | 15-00 |

## నవలా సాహిత్య మండపంలో ప్రతిభా వారి నవనవలా తోరణాలు

| | | |
|---|---|---|
| వారిపోయిన చిలక | పురాణం సీత | 7-50 |
| అర్పణ | కె. వి. కృష్ణకుమారి | 7-50 |
| ప్రేమిస్తే ఏమౌతుంది | " | 8-00 |
| కాంతితీరం | చక్కిలం విజయలక్ష్మి | 6-00 |
| తండ్రులూ తీర్పుమీదే! | " | 6.00 |
| రాగమాలిక | మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్ | 7-50 |
| రాగద్వేషాలు | " | 7-50 |
| తల్లిచాటు బిడ్డ | కవనశర్మ | 6-00 |
| పూలనావ | గోవిందరాజు సీతాదేవి | 6-00 |
| అమృత హృదయాలు | యలమంచిలి యూన్సిలక్ష్మి | 8-00 |
| మానవారణ్యం | జి. సి. కొండయ్య | 14-00 |
| తుపాకిగొట్టం-హారతి పళ్లెం | " | 10-00 |

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభించును

అడ్వాన్సు పంపిన వారికి వి. పి. పి లో పంపబడును.

నవభారత్ బుక్ హౌస్
ఏలూరురోడ్ ◈ విజయవాడ 520002 ◈ PH: 77578
తెలుగు నాట పఠనాసక్తిని పెంచిన ప్రసిద్ధ ప్రచురణ సంస్థ


చింది. తర్వాత యింటికి వెళ్ళేటపుడు ప్రశంసాపూర్వకంగా చూస్తూ "చాల బాగా మాట్లాడావు కమలా. నాకు ఎంత గర్వంగా వుందో తెలుసా" అన్నాను. కమల ముసి ముసిగా నవ్వింది.

సాయంత్రం ఐదు గంటలు దాటింది. ఎండ లేదు చల్లగా వుండటంవల్ల లాన్‌లో ఛెయిర్ వేసుకుని చదువుకుంటూ కూర్చు న్నాను. 'నాన్నా' అని రవిగాడు పిలిచే సరికి తలెత్తి చూశాను. "పది పైసలు కావాలి నాన్నా" అని నసిగాడు. ఇంట్రె స్టింగు సమాధానాలు చదివే ఉత్సాహంలో వున్న నేను "షర్ట్ జేబులో వుంది తీసుకో" అని చెప్పి పుస్తకంలో తలదూర్చాను. మళ్ళీ నా చదువుకు బ్రేక్ వేస్తూ "ఏమి టండీ చదువుతున్నారు" అంటూ కమల వచ్చింది. ఇక లాభం లేదని పుస్తకం మూసేశాను. తనుకూడా ఒకర్ని తెచ్చుకుని కూచుంది. ఇంతలో రవిగాడు ఐస్‌క్రీమ్ కొనుక్కుని సంతోషంగా మా ముందుకు వచ్చాడు. వాడంటే కమ లకు గారం. వాడు కొనుక్కున్నదేమిటో చూసిన కమల కంగారుపడి "ఇలారా" అంది. కాస్త జంకుతూ దగ్గరకు వచ్చాడు. "నీకు ఎన్నిసార్లు చెప్పాను ఐస్‌క్రీమ్ తినొద్దని. మళ్ళీ అదే పనా!" అంది మంద లింపుగా. 'ఈ ఒక్క రోజేఅమ్మా' అన్నాడు గునుస్తూ. "వద్దు బాబూ జబ్బులొస్తాయి" అంది. "డాక్టర్ చెప్పాడా" అన్నాడు. వాడు అధిక ప్రసంగి. అన్నీ ప్రశ్నలు చేస్తుంటాడు. నేను తమాషా చూస్తున్నాను.

"ఔను నాన్నా". మొన్న రేడియోలో కూడా చెప్పారు. ఐస్‌క్రీమ్ పిల్లలు తిన కూడదు తింటే జ్వరాలు ఇంకా ఏవో జబ్బులు వస్తాయని". బాబు కళ్ళల్లో కాస్త భయం కనబడింది. కానీ చాపల్యం కదూ తినాలని కోరిక. కమల ఎలాగో కన్‌విన్స్ చేసింది అబ్బ ఎంత నైస్‌గా మేనేజ్ చేస్తుంది పిల్లలతో అనుకున్నాను. రవి అందుకని."

"మరి నువ్వు ప్రతిరోజూ పాలూ, ఫ్రూట్సు. తింటేనే బలంవస్తుందని అంటావే వెంకటేసు మనం ఇచ్చిన అన్నం చారు తింటాడు కదా. వాడికి బలం వస్తుందా!" ఆరేళ్ళ రవి మాటలు నాలో ఆలోచనలను రేకెత్తిస్తున్నాయి. వాడికి ఎంత ఆలోచన! వివేకం. మాకు రాని వూహలు వాడిలో వున్నాయి వూరికేవిసిగించకు వెళ్ళిఆడుకో"

### దూబగుంట హైమవతి

అంటూ రవిని పంపించేసి "వీడికి సమా ధానాలు చెప్పలేక అవస్థపడుతున్నాను" అంది. నిజమే. ఈ ప్రశ్నలకు ఎవరు సమాధానాలు చెప్పగలరు! నాకిప్పుడు కమల సగటు మనిషిలాగే కన్పిస్తోంది. "వట్టి మాటలు కట్టిపెట్టోయ్. గట్టి మేల్ తలపెట్టవోయ్" అన్న గురజాడ మాటలు గుర్తుకొస్తున్నాయి. ●

